క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు ఆటంకం

తాడేపల్లి రూరల్: తాడేపల్లి రూరల్ ప్రాంత పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ డీఈ అక్కల సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాడేపల్లి రూరల్ పరిధిలోని కుంచనపల్లి, ప్రాతూరు, గుండిమెడ, కొలనుకొండ, వడ్డేశ్వరం, మెల్లెంపూడి గ్రామాల్లో ఉదయం 8 నుంచి 9 గంటల వరకు అత్యవసర విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం సరఫరా నిలిపివేస్తున్నామని, విద్యుత్ వినియోగదారులకు సహకరించాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో చండీహోమం



హోమం నిర్వహిస్తున్న వేదపండితులు

ఫిరంగిపురం: మండల కేంద్రంలోని విజయ దుర్గా అమ్మవారి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా రెండో రోజు శుక్రవారం చండీహోమం నిర్వహించారు. ఆలయ సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన యాగశాలలో వేదపండితులు చండీహోమం నిర్వహించారు. విజయ దుర్గామాతకు అర్చకులు రాజేంద్రశర్మ విశేష పూజలు, అష్టోత్తర, సహస్రనామ పూజలు చేశారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో అమ్మవారి ఉత్సవమూర్తులను ఉంచి గ్రామంలో ఊరేగించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

బీజేపీ సీనియర్ నాయకులకు సన్మానం

తాడేపల్లిరూరల్: భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులను తాడేపల్లి పట్టణ అధ్యక్షులు కాకుమాను భాగ్యేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం సత్కరించారు. కాకుమాను మాట్లాడుతూ ఏప్రిల్ 6 నుంచి 14 వరకు నిర్వహించే పార్టీ వారోత్సవాల్లో భాగంగా తాడేపల్లి పట్టణానికి చెందిన మల్లంపాటి శివరామిరెడ్డి పార్టీ ఆవిర్భావం నుంచి అంకితభావంతో పని చేస్తున్న సందర్భంగా సత్కరించామని అన్నారు. కార్యక్రమంలో పార్టీ తాడేపల్లి పట్టణ ఉపాధ్యక్షులు టంకశాల ఈశ్వర్‌నాయుడు (యేసుబాబు), కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు భీంరెడ్డి, దోపిగుంట్ల నాగ వెంకట సురేష్ కుమార్, తుమ్మ శ్రీనివాస్, మీసాల కాశి, చేవూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మంగళగిరి: భారతీయ జనసంఘ్ ఆవిర్భావ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం నగరంలోని బీజేపీ కార్యాలయంలో భారతీయ జనసంఘ్ సీనియర్ నాయకులను సన్మానించారు. సీనియర్ నాయకులు అందె శివ శంకరరావు, కుచ్చెళ్ల రావు, రామనాథం శివ నాగేశ్వరరావు, కాట్రు వీరాంజనేయులు, తమ్మిశెట్టి వసంత రావు, అందె సాంబశివరావులను సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు జగ్గారపు శ్రీనివాసరావు, పంచుమర్తి ప్రసాద్, తులిమెల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారికి తోపుడు బండి అందజేత



చిరువ్యాపారి ఉమర్‌కు తోపుడు బండిని అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

తాడేపల్లిరూరల్: మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని ప్రాతూరులో ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) సౌజన్యంతో ఓ చిరువ్యాపారికి ఉచితంగా శుక్రవారం తోపుడుబండిని అందజేశారు. ఈ బండిని అందజేసిన వైఎస్సార్‌సీపీ తాడేపల్లి రూరల్ నాయకులు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు రెడ్డిబత్తుల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఇస్తూ చిరు వ్యాపారులను ప్రోత్సహిస్తోందని అన్నారు. ప్రాతూరు గ్రామంలో మొహమ్మద్ ఉమర్ అద్దెబండిపై వ్యాపారం చేసుకుంటున్నాడని పార్టీ నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆర్కే తోపుడు బండిని అందజేశారని అన్నారు.

కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు సంకురు మరియబాబు, మాజీ సర్పంచ్ మేరిరాణి, తాడేపల్లి రూరల్ వైఎస్సార్‌సీపీ రైతు సంఘం నాయకులు వజ్రాల నాగిరెడ్డి, ప్రాతూరు వైఎస్సార్ సీపీ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు ప్రాతూరు శ్రీనివాసరావు, కోటిబాబు తదితరులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

గుంటూరు వెస్ట్: యోగాతో సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మానసిక పరివర్తన కూడా కలుగుతుందని ఏపీ యోగాసన, స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ ప్రసాద్ తెలిపారు. శ్రీరామ చంద్ర మిషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో మూడు రోజుల యోగ మహోత్సవ్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఖర్చులేని అద్భుతమైన భారతీయ యోగా విధానాల్ని యువత కూడా నేర్చుకోవాలని ఆయన సూచించారు. అనంతరం యోగా తరగతుల్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సుంకర రామకోటేశ్వరరావు, దుర్గారావు, మల్లికార్జునరావు, రమాదేవి పాల్గొన్నారు.

ప్రజల నినాదం జగనన్నే మా భవిష్యత్తు

- ఎంపీ ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్
- పావురాలకాలనీలో ఇంటింటికి వెళ్లిన నేతలు
- ఘనంగా ప్రారంభమైన కార్యక్రమం



పావురాల కాలనీలో ఓ మహిళకు పథకాలను వివరిస్తున్న ఎంపీ ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, మురుగుడు హనుమంతరావు, నియోజకవర్గ పరిశీలకుడు నిమ్మకాయల రాజనారాయణ

మంగళగిరి: జగనన్నే మా భవిష్యత్ అనే నినాదం ప్రజలలో నుంచి వచ్చిందని వైఎస్సార్ సీపీ గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్లు, రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ అన్నారు. నగరంలోని ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహ సారథులకు కిట్లు పంపిణీ చేశారు. అనంతరం రాజీవ్ గృహకల్ప కాలనీ వద్దగల పావురాల కాలనీలో ఇంటింటికీ తిరిగి సర్వే నిర్వహించి ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని పార్టీ స్టిక్కర్లు ఇళ్లకు అంటించి కిట్లు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ అందజేసిన ఐదు ప్రశ్నలపై స్పందించిన వేముల వరమ్మతో పాటు మరికొందరు ప్రభుత్వం అందజేస్తున్న కార్యక్రమాలు సంతృప్తికరంగా ఉన్నాయని, మరలా ఈ ప్రభుత్వమే రావాలని ఆశీర్వదించి జగనన్నే మా భవిష్యత్ అని స్పష్టం చేశారు. అనంతరం ఎంపీ అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, మురుగుడు హనుమంతరావు, నియోజకవర్గ పరిశీలకులు నిమ్మకాయల రాజనారాయణ మాట్లాడుతూ దేశంలో ఏ రాజకీయపార్టీ చేపట్టని ప్రతిష్టాత్మకమైన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ చేపట్టిందన్నారు. గృహసారథులు, వలంటీర్లు ఇంటింటికి వెళ్లి గత టీడీపీ ప్రభుత్వ వైఫల్యాలను వివరించడంతోపాటు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వల్ల అందిన సంక్షేమ పథకాలు వివరించి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమ లక్ష్యమన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వని హామీలను నెరవేర్చినందునే ధైర్యంగా ప్రతి ఇంటి గడప ఎక్కగలుగుతున్నామన్నారు. టీడీపీ పాలనలో ప్రజలకు చేసిందేమీ లేక పోవడంతో ప్రజలకు చెప్పేదేమీ లేక, ప్రజలకు ముఖాలు చూపించే ధైర్యం లేక పత్రికలను, మీడియాను అడ్డుపెట్టుకుని కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. ఇంత భారీఎత్తున ఒక పార్టీ ఇంటింటికీ తిరిగి భారీ సర్వే నిర్వహించడం చరిత్రలో తొలిసారి అన్నారు. ప్రతి ఇంటికి తిరిగి వారికి అందిన పథకాలను వివరించడంతోపాటు ఆ ఇంటికి జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్లు అంటించి వారితో నేరుగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఫోన్‌లో మిస్డ్ కాల్ ఇప్పించి మాట్లాడించాల్సిన బాధ్యత వలంటీర్లు, గృహసారథులపై ఉందన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధులుగా వ్యవహరించి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి సమస్యలను పరిష్కరించేలా కృషి చేసి పార్టీ విజయానికి కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

పోషకాహారంతో ఆరోగ్యం పదిలం

కేఎల్‌యూ ఎంహెచ్‌ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు



కేఎల్‌యూ వైద్యుడు విద్యాసాగర్‌ను సత్కరిస్తున్న ఎంబీఏ విభాగ అధ్యాపకులు

తాడేపల్లిరూరల్: పోషకాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని కేఎల్‌యూ ఎంహెచ్‌ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు అన్నారు. వడ్డేశ్వరంలోని కేఎల్ విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నేటి తరం యువత కంప్యూటర్, మొబైల్, టీవీలకు పరిమితమైపోయారని, దీంతో వ్యాయామం లేక కొంతమంది యువత యుక్త వయస్సులోనే ఊబకాయం, మధుమేహం లాంటి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని అన్నారు. కేఎల్‌యూ వైద్యాధికారి బి.విద్యాసాగర్ మాట్లాడుతూ జంక్ ఫుడ్‌కు అలవాటు పడి అనారోగ్యం కొని తెచ్చుకుంటున్నామని, పండ్లు, కూరగాయలు, చిరు ధాన్యాలు తీసుకోవడం అలవాటు చేసుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు చిరుధాన్యాల మొలకలను పంపిణీ చేశారు. డాక్టర్ బి.విద్యాసాగర్‌ను సత్కరించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ పార్థసారథి వర్మ, ప్రొ వైస్ చాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి విభాగపు సంక్షేమ అధికారి డాక్టర్ చప్పిడి హనుమంతరావు, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ కె.హేమదివ్య, అధ్యాపకులు కె.వి.వి.రాజు, డాక్టర్ చింతల బాలాజి, డాక్టర్ వంశీకృష్ణ, విద్యార్థి విభాగపు సంక్షేమ అధికారి డాక్టర్ హబీబుల్లాఖాన్, సాక్ అసోసియేట్ డీన్ డాక్టర్ కె.రూతు రమ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ పి.శ్రీకాంత్‌రెడ్డి, పి.సురేష్, జి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కేఎల్‌యూ విద్యార్థినికి బంగారు పతకం



పవర్ లిఫ్టర్ సాధియాను అభినందిస్తున్న కేఎల్‌యూ వీసీ డాక్టర్ జి.పార్థసారథివర్మ

తాడేపల్లిరూరల్: ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ పవర్ లిఫ్టింగ్ మహిళా చాంపియన్ షిప్‌లో తమ విశ్వవిద్యాలయం విద్యార్థిని సాదియా బంగారు పతకం సాధించిందని వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ తెలిపారు. తాడేపల్లి రూరల్ పరిధిలోని వడ్డేశ్వరంలో ఉన్న కేఎల్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిమాచల్‌ప్రదేశ్‌లోని సెంట్రల్ యూనివర్సిటీలో ఇటీవల జరిగిన ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ పవర్ లిఫ్టింగ్ మహిళా చాంపియన్‌షిప్‌లో సాదియా అల్మాస్ మొదటి స్థానంలో నిలిచిందని అన్నారు. గతంలో ప్రపంచ స్థాయిలో అనేక బంగారు పతకాలు సాధించిన సాదియా దేశంలోనే మొదటి స్థానాన్ని కైవలం చేసుకోవడమే కాకుండా అత్యంత బలమైన మహిళగా బిరుదును సాధించిందని అన్నారు. అనంతరం పవర్ లిఫ్టర్ సాదియాను సత్కరించారు. క్రీడా విభాగ అసోసియేట్ డీన్ డాక్టర్ కె.హరికిషోర్‌ను, వ్యాయామ అధ్యాపకులను అభినందించారు. కార్యక్రమంలో ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎంహెచ్ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు, విద్యార్థి విభాగపు సంక్షేమ అధికారి, సలహాదారులు డాక్టర్ హబీబుల్లా ఖాన్, సాదియా తండ్రి తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై దాడి

మేడికొండూరు: పేకాట స్థావరాలపై మేడికొండూరు పోలీసులు గురువారం దాడిచేశారు. ఎనిమిది మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు.. విశదల గ్రామ పొలాల్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్సై మధుపవన్, సిబ్బందితో కలిసి పేకాట శిబిరంపై దాడి చేశారు. మొత్తం ఎనిమిది మంది పేకాటరాయుళ్లు పట్టుపడ్డారు. వారి వద్ద నుంచి రూ.26,700 స్వాధీనం చేసుకుని, వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ వాసు తెలిపారు.

జగ్జీవన్‌రామ్‌కు భారతరత్న అవార్డు కోసం కృషి

రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి



ఎంపీ ఆళ్ల అయోధ్యరామిరెడ్డికి వినతిపత్రాన్ని అందజేస్తున్న దళిత సంఘ నేతలు

మంగళగిరి: భారత మాజీ ఉప ప్రధాని, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్‌రామ్‌కు భారతరత్న అవార్డు తీసుకువచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి తెలిపారు. నగరంలోని ఆటోనగర్‌లోగల ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో శుక్రవారం దళిత సంఘాల నేతలు, వైఎస్సార్ సీపీ నేతలు బాబూ జగ్జీవన్‌రామ్‌కు భారతరత్న అవార్డు ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని వినతిపత్రాన్ని అందజేశారు. అయోధ్యరామిరెడ్డి వినతిపత్రం అందుకుని తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి బాబూ జగ్జీవన్‌రామ్‌కు భారతరత్న అవార్డు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, దళిత సంఘాల నాయకులు పచ్చల శ్యామ్‌బాబు, ఈపూరి ఆదాం, కొదమల కుమార్, బేతపూడి సాంబయ్య, మల్లవరపు సుధారాణి, సంకె సునీత, థామస్, రాంబాబు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసం

మంగళగిరి: డబ్బులు సంపాదించాలనే ఆశతో ఆన్‌లైన్‌లో డబ్బులు చెల్లించి మోసపోయిన ఘటన చోటు చేసుకుంది. బాధితులు శుక్రవారం రాత్రి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితులు తెలిపిన వివరాల మేరకు విశాఖపట్నంకు చెందిన బాబూరావు ఆన్‌లైన్‌లో చైన్‌లింక్ వ్యాపారం ఎంత పెట్టుబడి పెడితే అంతకు మించి ఆదాయం వస్తుందని ప్రకటన జారీ చేశాడు. ఇది గమనించిన మహిళలు, యువకులు ఎక్కువ ఆదాయం వచ్చిందని ఆశపడి ఒక్కొక్కరు రూ.2వేల నుంచి రూ.లక్షల్లో ఆన్‌లైన్ చెల్లింపులు చేశారు. గత కొంతకాలంగా కొంత మందికి రెట్టింపు ఆదాయం రావడంతో మరింత మంది సభ్యులుగా చేరి మోసపోయారు. పట్టణంలోనే సుమారు 700 మంది బాధితులు ఉన్నట్లు తెలిసింది. పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు బాధితులు తెలిపారు.

ప్రతి గడపకు వెళ్లి

సంక్షేమ పథకాలను వివరించాలి

- పార్టీకి, ప్రజలకు వారధులుగా సచివాలయ కన్వీనర్లు పనిచేయాలి
- నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు ఎన్.రాజనారాయణ, ఎమ్మెల్సీ ఎం.హనుమంతరావు



పార్టీ కన్వీనర్లకు కిట్‌లు అందజేస్తున్న ఎమ్మెల్సీ మురుగుడు, నిమ్మకాయల రాజనారాయణ

మంగళగిరి: పార్టీకి, ప్రజలకు వారధులుగా సచివాలయ కన్వీనర్లు నిలిచి ప్రతి గడపకు వెళ్లి వారికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అందిన సంక్షేమ పథకాలను వివరించి పార్టీ విజయానికి కృషి చేయాలని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, నియోజకవర్గ పరిశీలకుడు నిమ్మకాయల రాజనారాయణ కోరారు. శుక్రవారం నగరంలోని ఆటోనగర్‌లో ఉన్న ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం ప్రారంభం సందర్భంగా పార్టీ సచివాలయ కన్వీనర్లతో సమావేశం నిర్వహించి వారికి కిట్లు అందజేశారు. వారు మాట్లాడుతూ పార్టీ గ్రామ, వార్డు సచివాలయ కన్వీనర్లు రానున్న కాలంలో మరింత బాధ్యతగా వలంటీర్లు, గృహసారథులతో కలిసి గత టీడీపీ పాలనకి ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనకి ఉన్న తేడాను వివరించాలన్నారు. వైఎస్సార్ సీపీ పాలనలో రాష్ట్రంలోని ప్రతి కుటుంబం కుల,మత రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలను అందించిన నేపథ్యంలో తమకు అప్పగించిన ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాలనను వివరించాలన్నారు. ఏదైనా సాంకేతిక లేదా వివిధ కారణాలతో సంక్షేమ పథకాలు అందని వారు తమ దృష్టికి వస్తే ఆ పథకం ఎందుకు వారికి ఎందుకు రాలేదో వివరించి సమస్యను నాయకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. టీడీపీ ప్రభుత్వ పాలనలో సంక్షేమ పథకాలు అందాలంటే జన్మభూమి కమిటీలకు, నాయకులు కార్యకర్తలకు లంచాలు ఇస్తేనే పథకం లభించేదని, ప్రస్తుత వైఎస్సార్ సీపీ పాలనలో ఎలాంటి అవినీతికి తావులేకుండా నేరుగా వలంటీరు ఇంటికి వెళ్లి అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందజేస్తున్న విషయాన్ని ప్రజలకు నేరుగా తెలియజేయాలన్నారు. మరలా ఇలాగే ఇంటి వద్దకే పాలన కావాలంటే నీవే జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్ పర్సన్ మునగాల భాగ్యలక్ష్మి, వైఎస్సార్ సీపీ చేనేత విభాగం అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు సంకె సునీత, జిల్లా అధికార ప్రతినిధి పచ్చల శ్యాంబాబు, జిల్లా కార్యదర్శులు మల్లవరపు సుధారాణి, ఈపూరి, నాయకులు ఆకురాతి రాజేష్, ఎండీ ఫిరోజ్ పాల్గొన్నారు.

హామీలు నూరుశాతం అమలు చేసిన జగనన్న

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త కత్తెర
- ఫణిదరంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం



సంక్షేమ పథకాల జాబితాను అందజేస్తున్న కత్తెర సురేష్‌కుమార్, రవీంద్రారెడ్డి, బ్రహ్మానందరెడ్డి

ఫణిదరం(తాడికొండ): పాదయాత్రలో భాగంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నూరుశాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదేనని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. తాడికొండ మండలం ఫణిదరం గ్రామంలో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. పార్లమెంటు జేసీఎస్ కన్వీనర్ కందుల రవీంద్రారెడ్డి, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డిలతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా జరిగిన లబ్ధిని వివరించారు. వారు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి చిరునామాగా ఏపీ ముందంజలో నడుస్తుండటంతో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని, కానీ బాబు మాత్రం అధికారం కోసమే రాష్ట్రంలో రాజకీయాలు నడుపుతూ తప్పుడు ప్రచారాలకు దిగుతుండటం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో తాడికొండ, మేడికొండూరు జెడ్పీటీసీ సభ్యులు గుడిమెట్ల జ్యోతి, కందుల సిద్ధయ్య వైస్ ఎంపీపీ రెడ్డి త్రివేణి, మాజీ ఎంపీపీ కొమ్మినేని రామచంద్రరావు, మండల జేసీఎస్ కన్వీనర్ తాళ్ల శ్రీనివాసరెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ దాసరి రాజు, తోకల నరసింహారావు, పల్లా శ్రీనివాసరావు, షేక్ నగీనా, నక్కా రత్తయ్య, మాడుగుల దాసు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు

ప్రతి గడపకూ సంక్షేమ పథకాలను చేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నదేనని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. తాడికొండ మండలం ఫణిదరం గ్రామంలో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. కార్యకర్తలు, జేసీఎస్ కన్వీనర్లు, గృహ సారథులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమ నిర్వహణపై అవగాహన కల్పించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఎన్నో హామీలిచ్చి ఒక్క హామీని కూడా నెరవేర్చే పరిస్థితి ఉండేది కాదనీ, కానీ నేడు కుల,మత, పార్టీ, వర్గ బేధాలకతీతంగా సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేర్చుతుండటం సీఎం చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. జేసీఎస్ పార్లమెంటు విభాగం కన్వీనర్ కందుల రవీంద్రారెడ్డి, ఎన్నికల పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో జేసీఎస్ కన్వీనర్‌లు, గృహ సారథులు నిర్వహించాల్సిన విధులపై అవగాహన కల్పించారు.

ముఖ్య కూడళ్లలో రాత్రి సమయాల్లో శానిటేషన్

లాంఛనంగా ప్రారంభించిన కమిషనర్ శారదాదేవి



రాత్రిపూట పారిశుద్ధ్య పనులను జెండా ఊపి ప్రారంభిస్తున్న కమిషనర్ శారదాదేవి

తాడేపల్లిరూరల్: మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో శానిటేషన్ కార్యక్రమం ఇప్పటివరకు పగటిపూట మాత్రమే చేస్తున్నారు, ఇక నుంచి రాత్రి సమయాల్లో కూడా చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేసి కమిషనర్ శారదాదేవి శుక్రవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే), ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావులు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. శానిటేషన్ వర్క్ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలంటే ముఖ్యమైన కూడళ్లలో రాత్రి సమయంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి, హోటళ్ల నుంచి వ్యర్థాలను సేకరించే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారని తెలిపారు. ఆ మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆమె తెలిపారు. రాత్రి 9 నుంచి ఉదయం 6 గంటల వరకు పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తారని, రెండు గంటల సమయం కార్మికులకు విశ్రాంతి ఉంటుందని తెలిపారు. హోటల్స్ యజమానులు గానీ, ఇతర పరిశ్రమల యజమానులు గాని వ్యర్థాలను రోడ్లపై పడవేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్పొరేషన్ సెక్రటరీ శ్రీనివాసరావు, డీఈ కృష్ణారెడ్డి, ఏఈలు ప్రవీణ్, కిషోర్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు శివప్రసాద్, రాజశేఖర్, సచివాలయ వార్డు శానిటరీ సెక్రటరీలు, ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక జీవితాన్ని బలపర్చుకోవాలి



మంగళగిరి సెయింట్ పాల్ లూథరన్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

ఫిరంగిపురం: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక జీవితాన్ని బలపర్చుకోవాలని ఫాదర్ పి.చిరంజీవి(ములకలూరు) అన్నారు. మండలకేంద్రంలోని బాల ఏసు దేవాలయంలో మంచి శుక్రవారం సందర్భంగా దివ్య పూజాబలి నిర్వహించారు. బాలఏసు దేవాలయ విచారణ గురువులు పి.బాలస్వామి, సహాయ విచారణ గురువు చొప్పర కిషోర్ బాబులు సొంగ్యాలు తెలియజేశారు. అనంతరం ఫాదర్ పి.చిరంజీవి వాక్యోపదేశం చేస్తూ ప్రతి మానవుడు తనను తాను పరిశీలించుకోవాలని చెప్పారు. భగవంతుడిని ప్రార్థించడం ద్వారా మారుమనస్సు పొందాలన్నారు. క్రీస్తు ప్రభువు భూమిపైకి వచ్చి మానవుల కష్టాలను, బాధలను తొలగించేందుకు తన రక్తాన్ని చిందించాడని చెప్పారు. ప్రతి మానవుడు జీవనం సాగించేందుకు కొన్ని మార్గాలు నిర్దేశించాడని ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. ప్రభువు అందించిన క్రైస్తవాన్ని మరువకుండా ఆయన నిర్దేశించిన మార్గాలైన ప్రార్థన, ఉపవాసం, దానధర్మములు మరువకుండా అనుసరించారించాలన్నారు. అనంతరం దివ్యపూజాబలి కార్యక్రమం నిర్వహించారు. సిలువను భక్తులు తాకి ప్రార్థనలు చేశారు.

ప్రత్యేక ప్రార్థనలు

మంగళగిరి: నగరంలో శుక్రవారం క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే ప్రార్థనలు నిర్వహించారు. ఎంతో పవిత్రంగా క్రైస్తవులు జరుపుకునే ఈస్టర్ పండుగను పురస్కరించుకుని 40 రోజులు ఉపవాస ప్రార్థనల్లో భాగంగా శుక్రవారం నగరంలోని పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు చర్చిల్లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. పార్క్‌రోడ్డులోని నిర్మలమాత దేవాలయంలో ఆర్‌సీఎం చర్చి విచారణ గురువులు ఫాదర్ జోజప్ప సందేశం అందిస్తూ సిలువ ప్రేమకు చిహ్నమని, సిలువ మరణం మనపై ఏసుకు గల ప్రేమకు నిదర్శనమన్నారు. క్రైస్తవులంతా ప్రేమతో కూడిన ఒక సంఘంగా జీవించాలని, దేవుడి కోరిక అదేనన్నారు. నగరంలోని బాప్టిస్టుపేట చర్చ్, లూథరన్, సైమన్ మెమోరియల్, పెంతెకొస్తు, ఎల్‌ఈఎఫ్ చర్చిల్లో గుడ్‌ఫ్రైడే ప్రార్థనలు నిర్వహించారు.

చర్చిల్లో సందడి



పెనుమాకలో సిలువను మోస్తున్న భక్తుడు



సిలువపై శ్రమలు తెలియజేస్తున్న విచారణ గురువులు

తాడేపల్లిరూరల్: మంగళగిరి–తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లి పట్టణ, రూరల్, దుగ్గిరాల మండల పరిధిలో శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉదయం నుంచి తాడేపల్లి తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి భక్తులకు ఉపదేశ వాక్యములు కార్డులను అందజేశారు. తాడేపల్లి, పెనుమాక, దుగ్గిరాలలోని చిలువూరు, దుగ్గిరాల, తుమ్మపూడి, పెదకొండూరు, గొడవర్రు, మంచికలపూడి ప్రాంతాల్లో ఉన్న చర్చిలలో భారీ ఎత్తున గుడ్‌ఫ్రైడే వేడుకలు నిర్వహించారు. పలుచోట్ల సాయంత్రం సమయంలో యేసుక్రీస్తు వేషధారణతో సిలువ మోస్తూ గ్రామోత్సం నిర్వహించారు. గుడ్‌ఫ్రైడే సందర్భంగా పలు చర్చిలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

సెంట్రింగ్ బాక్స్ చోరీ

మంగళగిరి: ఆత్మకూరు తాగునీటి పథకం ఆవరణలో కొత్తగా నిర్మాణం చేపట్టిన స్విమ్మింగ్‌పూల్, సంపు నిర్మాణానికి వినియోగించే సెంట్రింగ్‌బాక్సులు, ఒక ఫోన్ చోరీకి గురైనట్లు టాపీ మేస్త్రి బాలసుబ్రహ్మణ్యం శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అతను వినుకొండ నుంచి వచ్చి ఇక్కడ సెంట్రింగ్ పనులు చేస్తున్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.